


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 16 ఆగష్టు 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 4




# దేవాదుల ప్రాజెక్టు పూర్తికి అత్యంత ప్రాధాన్యం







**-తుంగతుర్తికి గోదావరి జలాలు... సూర్యాపేట సాగునీటి భద్రతకు మరింత బలం**

**-సూర్యాపేటలో రూ.2,392 కోట్లతో మూడు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు**

**-రైతు సంక్షేమం--ఆహార భద్రతకు సమాన ప్రాధాన్యం**

**-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు సాగునీటి ప్రయోజనం చేకూర్చే దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో కార్యరూపంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా దేవాదుల ఫేజ్--4ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి, సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి ప్రసంగించారు. దేవాదుల ప్రాజెక్టులో ఇప్పటికే చేసిన భారీ పెట్టుబడులు రైతులకు వాస్తవ సాగునీటి ప్రయోజనాలుగా మారేలా మిగిలిన పనులను పూర్తి చేయడంతోపాటు అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సూర్యాపేట ప్రజలకు నేను మాట ఇస్తున్నాను. ఈ ప్రభుత్వ పదవీకాలంలోనే దేవాదుల ఫేజ్--4ను పూర్తి చేసి కార్యరూపంలోకి తీసుకొస్తాం. దేవాదుల ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకొచ్చి రైతులకు సాగునీరు అందిస్తాం" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.దేవాదుల జలాలను సూర్యాపేట జిల్లా సాగునీటి వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా జిల్లా మొత్తానికి జలభద్రత మరింత బలోపేతమవుతుందని చెప్పారు. వర్షాభావ పరిస్థితుల్లో వ్యవసాయంపై పడే ప్రభావాన్ని తగ్గించడంతోపాటు అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. కృష్ణా బేసిన్ వ్యవస్థలు, స్థానిక ప్రాజెక్టుల ద్వారా లభించే సాగునీటికి గోదావరి జలాలు అదనపు బలంగా నిలుస్తాయని వివరించారు. ప్రస్తుత వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలను దృష్టిలో పెట్టుకొని తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇస్తామని, మిగిలిన నీటిని అత్యంత ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తామని చెప్పారు. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ స్టేజ్--××, మూసీ తదితర వ్యవస్థల్లో నీటి లభ్యతను నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. రూ.1,649 కోట్లతో చేపట్టే మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలు, రూ.292 కోట్ల జవహర్ జంపాడు బ్రాంచ్ కెనాల్ ద్వారా మరో 10 వేల ఎకరాలు, రూ.451 కోట్ల రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 14 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.



2025--26 యాసంగి సీజన్‌లో జిల్లాలో 314 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 66,635 మంది రైతుల నుంచి సుమారు రూ.900 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ కింద రూ.118 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న మంత్రి, తనను ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నుకొని ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావుండదని సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో, నిరంతరం పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యువత సమాజసేవలో భాగస్వామ్యం కావాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

దేశ స్వాతంత్రం కోసం ఆనాటి ప్రజలు బ్రిటిష్ వారిని తరిమి కోట్టిన విధంగానే నేడు సమాజ హితం కోసం యువత నడుం బిగించాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభ వేడుకలు సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి లో సభ్యులుగా చేరి సమాజ హితం కొరకు పాటు పడుతున్న ఆర్యవైశ్య యువత కు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి శ్రీ వాసవి సేవా సమితి నీ స్థాపించి గత తొమ్మిది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన యువతకు గుర్తింపు కార్డులు అందించి, ఆరోగ్య పరిరక్షణకు హైదరాబాదులోని రెండు కార్పొరేటర్ ఆస్పత్రులు, కర్నూలు, వనపర్తి లో సైతం ఫీజు రాయితీ కల్పించారని తెలిపారు. శ్రీ వాసవి సేవా సమితి ద్వారా ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున, ఆసక్తి గలవారు



సభ్యులుగా చేరవచ్చు అన్నారు .ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సహాయ కార్యదర్శి సోమ సుమన్ తో పాటు పలువురికి గుర్తింపు కార్డులు అందజేయడం జరిగింది.

# పోలీసు కార్యాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భానుపురి/సూర్యాపేట టౌన్



స్వాతంత్ర్య దినోత్సవం వేడుక సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగురవేసిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు. పోలీస్ సిబ్బందికి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. సిబ్బందికి మిఠాయిలు పంచారు. ఈనాటి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగాఫలమి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శం తో వారు చూపిన శాంతియుత మార్గంలో, వారి అడుగుజాడల్లో పౌరులు నడుచుకోవాలి అన్నారు. నేర రహిత సమాజ స్థాపన, శాంతియుత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల రక్షణలో ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది అన్నారు. శాస్త్ర సాంకేతిక కోణంలో కేసులు దర్యాప్తు చేస్తున్నాము, నేర నియంత్రణ లో రాత్రింబవళ్ళు పోలీసులు కృషి చేస్తుంది అన్నారు. ప్రజలకు, బాధితులకు వేగవంతంగా పోలీసు సేవలు అందిస్తున్నాం అన్నారు, సమయం ఏదైనా ఆపదలో డయల్ 112 ద్వారా పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నాటి అమరుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య ఫలాలు





భానుపురి /సూర్యాపేట టౌన్

నాటి అమరుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య ఫలాలు అని జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని ఎంజీ రోడ్డులో గల గండూరి బ్రదర్స్ వద్ద భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అమ రులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీ యుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్నో ఏళ్లుగా వినియోగదారులకు నమ్మ కమైన సేవలను అందిస్తున్న గండూరి బ్రదర్స్ షాపింగ్ మాల్ లో జంట్స్ కొరకు అన్ని ప్రముఖ కంపెనీల కలెక్షన్స్ తో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల వినియోగదారులు ఈ అవకాశంను విని యోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, కోమలి యాదగిరి, దూలం నగేష్, మధు, గండూరి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

భానుపురి /సూర్యాపేట టౌన్



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ మహాత్మాగాంధీ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు ం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సమరయోధుల పోరాటం, అమరవీరుల త్యాగశీ వల్లనే భారతదేశానికి స్వాతంత్ర్యశీ సిద్ధించింది అని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, ఇస్రార్, మన్సూర్, శ్రీధర్, రాజి రెడ్డి, మధుకర్ రెడ్డి, విద్యాసాగర్, సోమ విద్యాసాగర్, శ్రీశైలం, శంకర్ రెడ్డి,

## సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

భానుపురి /సూర్యాపేట టౌన్



జిల్లా కేంద్రంలోని నిర్మల హాస్పిటల్ రోడ్డు గాయత్రి టవర్స్ లో గల సూర్యాపేట సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో శనివారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షులు అధ్యక్షులు ఎస్ కె.రఫీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితమే నేటి మన స్వాతంత్ర్య సంబరమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన, శ్రమించిన మహాత్ములందరినీ స్మరించు కుంటూ త్యాగధనుల ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, అధ్యక్షులు ఎస్ కె. మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు నక్కల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సింగోజు రాంబాబు, కోశాధికారి ఎస్ కె.సిద్ధావలి, జాయింట్ సెక్రెటరీ బండారు సైదులు, కుసనోజు వెంకన్న, పొన్నం సైదులు గౌడ్, సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పార్కులో వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

భానుపురి /సూర్యాపేట టౌన్



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మిడి రవీందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అనేక మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. వారి ఉక్కు సంకల్పం, త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా వాయువులని అన్నారు. ఆ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, వర్తక సంఘం సహాయ కార్యదర్శి సింగిరికొండ రవీందర్ , సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువతకు ఉద్యోగ , ఉపాధి కోసం శిక్షణ

భానుపురి /సూర్యాపేట టౌన్



ఆర్యవైశ్య యువత నేడు ప్రధానంగా నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటుందని, ఆర్యవైశ్య యువతకు విద్యతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ అవసరమని,ఉద్యోగ నియామకాల పై అవగాహన ఉపాధి కల్పించే విధంగా ఆర్యవైశ్య యువతకు కంప్యూటర్ శిక్షణ అందిస్తామని ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంపటి శభరినాధ్ అన్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారి నివాసం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ ఇప్పటికే వాసవి క్లబ్ ద్వారా తాను అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు తప్పి గాంధి, పోతుగంటి వెంకటేశ్వర్లు,వెంపటి పురుషోత్తం, కలకోట లక్ష్మయ్య యువజన సంఘంరాష్ట్ర సంయుక్త కార్యదర్శి యామ సంతోష్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ , తాళ్లపెల్లి రామయ్య, వీరవెల్లి రామూర్తి, పాలవరపు వెంకటేశ్వర్లు, నాయకులు తోట శ్యామ్, సింగిరి కొండ రవీందర్, రాచకొండ శ్రీనివాస్, శ్రీరంగం రాము, మిట్టపల్లి రమేష్, పబ్బతి వేణు మాధవ్, నవిలిపురి నరేంద్ర, వుప్పలంచు కృష్ణ, జర్నలిస్టులు కొండా శ్రీనివాసరావు, తల్లాడ చందన్, కొండ్లె కృష్ణయ్య, భవనారి శ్రీనివాస్, కిట్టు, చల్లా సత్యనారాయణ, సోమ సుమన్, బెలిదె శ్రీను, ఓరుగంటి రామ మూర్తి, తవిడిశెట్టి కృష్ణకుమార్, సురేష్, రమేష్ ,దండిగే సుభాష్, ముప్పారపు భాను ప్రసాద్, చిల్ప అజయ్, బెలిదే ముకుందం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగం వారి కృషి వల్లనే మనకు స్వాతంత్ర్యం లభించిందనీ వారి అడుగుజాడల్లో నడుస్తూ, మహిళలు, యువత అన్ని రంగాలలో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, యువజన అధ్యక్షులు మాడుగుల నవీన్, రాష్ట్ర నాయకులు తోట శ్యామ్, కోశాధికారి ఉప్పల శ్రవణ్, గౌరవ సలహాదారులు మిట్టపల్లి రమేష్, ఉప్పల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు సోమ వెంకన్న, బెలిదే అంజయ్య, సోమ ప్రవీణ్, గోపారపు రాజు, డోగుపర్తి ప్రవీణ్,రాష్ట్ర మహిళా సంఘం సబ్యులు దేవరశెట్టి ఉమారాణి, సెక్రటరీ లకుమారపు పద్మజ, ఉపాధ్యక్షురాలు వజినేపల్లి మాధవి లత, నమిలపురి సునీత,కర్నాటి సంతోషి, బుర్లేపద్మ, ఉప్పల విజయలక్ష్మి, మంజుల, సోమ పావని, తోట హైమావతి, పద్మ, విజయ, ఇమ్మడి హైమావతి, కల్పన మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భానుపురి /సూర్యాపేట టౌన్

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గ్రంథాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, మిలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్ కార్యదర్శి రామచందర్ నాయక్, కాంగ్రెస్ కౌన్సిలర్స్, నాయకులు, సిబ్బంది నిర్మల భవాని తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలోస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భానుపురి/ సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ గురువు చాడ పాపిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యోగ గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఈ శుభతరుణంలో ప్రతి ఒక్కరూ దేశభక్తితో పాటు శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన పౌరులతోనే బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని, అందుకు యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రోగాలు వచ్చిన తర్వాత ఇబ్బంది పడటం కంటే, రోగాలు రాకముందే ప్రతి ఒక్కరూ అప్రమత్తమై నిత్య వ్యాయామం, ముఖ్యంగా యోగా సాధన చేయాలని సూచించారు. నిత్యం యోగా చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబానికి, గ్రామానికి, పట్టణానికి, రాష్ట్రానికి, దేశానికి సమర్థవంతంగా సేవ చేయగలుగుతామని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ముందుగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, “ఈరోజు నుంచే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ప్రతిజ్ఞ చేద్దాం” అని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని చాడ పాపిరెడ్డి కోరారు. ఈ వేడుకల్లో భాగంగా యోగ సాధకులు జాల వెంకటరెడ్డి,వేల్పుల సుధాకర్, నల్లెడ సుదర్శన్ రెడ్డి, గోరెంట్ల శ్రీనివాస్, మల్లారెడ్డి, ముప్పారం నాగేశ్వరరావు, కట్ట మమత, పాల్వాయి పద్మ, మంజుల,సుజాత, సరిత, , జ్యోతి, లక్ష్మి, బాణాల శ్రీనివాస చారి, ఎస్ మురళీకృష్ణ, లక్ష్మీనారాయణ, కిషోర్, రవికుమార్, నాగరాజు, వంశీ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భానుపురి /సూర్యాపేట కల్చరల్



సూర్యాపేట కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని కిరాణా మర్చంట్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరవెల్లి రామ్మూర్తి ఆవిష్కరించి మాట్లాడారు. నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిరాణా మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి పోతుగంటి వెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శి పేరాల సుధీర్, చల్లా పాండయ్య, ప్రసాద్, రాజేష్ , కోట వెంకటేశ్వర్లు, కర్నాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నాటి మహనీయుల త్యాగం మరువలేనిది

భానుపురి /సూర్యాపేట టౌన్



జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ స్వాతంత్ర్యం ను అనుభవిస్తున్నామని అన్నారు. ఆ మహనీయుల త్యాగం మరువలేనిదని అన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పాలవరపు నరసింహారావు, కోశాధికారి చల్లా విశ్వనాథం, పోతుగంటి వెంకటేశ్వర్లు,వీరవెల్లి రామ్మూర్తి, వెంపటి నాగరాజు, బెల్లీదే రాజేష్ గన్నారపు లక్ష్మీ నరసయ్య, వెన్న రామచంద్రారెడ్డి,సోమ ప్రవీణ్ కుమార్,చల్లా లక్ష్మయ్య,గుండా వెంకన్న, దోగుపర్తి ప్రవీణ్ కుమార్ సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ



భానుపురి/సూర్యాపేట టౌన్

80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని మన అమ్మ హాస్పిటల్ అధినేత డా. సుధీర్ కుమార్, ఎం.ఎస్ ఆర్థో ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పెన్నులు, కంపాస్ బాక్సులు అందజేశారు. మొత్తం రూ.25,000 విలువైన సామాగ్రిని పంపిణీ చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని, చిన్న సహాయమైనా వారి భవిష్యత్తుకు గొప్ప మెట్టు అవుతుందని డా. సుధీర్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బాల్టు శోభన్ బాబు , జి. ఆంజనేయులు గ్రామ సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భానుపురి/సూర్యాపేట టౌన్

స్వాతంత్ర్య దినోత్సవం వేడుక సందర్భంగా సూర్యాపేట జిల్లా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగురవేసిన సూర్యాపేట జిల్లా సబ్ రిజిస్టర్ మహేంద్ర రెడ్డి గారు. జిల్లా ప్రజలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం స్వీట్లు మిఠాయిలు పంచారు. ఈనాటి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగాఫలమి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శం తో వారు చూపిన శాంతియుత మార్గంలో, వారి అడుగుజాడల్లో పౌరులు నడుచుకోవాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, అధికారులు అంబేద్కర్, సురేష్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రియల్ ఎస్టేట్ రాష్ట్ర కోశాధికారి పాల సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి వెంకన్న జిల్లా ఉపాధ్యక్షుడు, బాబా, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, తంగేళ్ల వెంకటరెడ్డి, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, అయితే గాని మల్లయ్య గౌడ్, పట్టేటి కిరణ్, సారగండ్ల కోటేష్, జలగం లోకేష్, నర్సిరెడ్డి, పెగే పురం నరసయ్య, గోపి, మారయ్య గౌడ్, రాపర్తి జానయ్య, సైదులు ఖమ్మం పార్టీ అంజయ్య, డాక్యుమెంట్ రైటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలి

**-పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్**



భానుపురి/సూర్యాపేట టౌన్

స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలని వారి వద్దనే మనము అవసరమైన సరుకులను వస్త్రాలను, కొనుగోలు చేయాలని పట్టణ కాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అసోసియేషన్ భవనం వద్ద జరిగిన స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగం'వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదా యబద్ధంగా వస్తున్నటువంటి వ్యాపారాలను చాలా మంది వదులుకోలేక పెట్టుబడులు పెట్టి నలుగురికి ఉపాధి కల్పిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని, వారికి పట్టణ ప్రజలు అండగా నిలవాలని అన్నారు. మనకు అవసరమైన వస్త్రాలను పండగల సమయంలో కొనుగోలు చేసి మన స్థానిక వ్యాపా రులకు ఉపాధి కల్పించాలని అన్నారు. స్థానిక వ్యాపారులు అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు అండగా నిలు స్తున్నారని కాబట్టి మనం కూడా వారికి అండగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, జిల్లా కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి సింగిరి కొండ రవీందర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, కోమలి యాదగిరి, అనంతుల రాజా, పిఆర్వో పాపని యాదిగిరి, తేలుకుంట్ల వెంకన్న,, గుంటి మధుసూదన్, ఎలగందుల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక



భానుపురి/సూర్యాపేట రూరల్

సూర్యాపేట లో బేతెస్థ ఫౌండేషన్ మ్యానేగింగ్ ట్రస్టీ దుర్గం కరుణ శ్రీ ఆధ్వర్యంలో ఘనంగా జెండా పండుగను నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఫౌండర్ ఉ మ్యానేజీంగ్ ఫైనాన్స్ ట్రస్టీ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ఆగస్టు పదిహేను భారతదేశపు స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోబడుతోందనీ 1947న భారతదేశం వందల ఏళ్ళ బ్రిటిష్ వాళ్ళ బానిసత్వం నుంచి విడుదలయిందనీ దానికి గుర్తుగా స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా, జాతీయ శెలవు దినంగా ప్రకటించి అమలు చేస్తోందనీ భారత దేశ ప్రజలు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటారనీ 1947 ఆగస్టు 15 ఇదే రోజున భారతదేశం స్వేచ్ఛను పొందిందనీ, దేశవ్యాప్తంగా పాఠశాలలు, కార్యాలయాలు,ప్రభుత్వ భవనాలలో జాతీయ జెండాను ఎగరేస్తారనీ, అదిమాత్రమే కాక దేశం కోసం ప్రాణాలర్పించిన ఎంతో మంది వీరులను స్మరించుకుంటారనీ వారి త్యాగఫలితం మనం సంతోషం గా ఉన్నామని, దేశ ప్రజలందరూ ఒక్క కుటుంబం గా కలిసి ఉండాలని ఆకాంక్షిస్తూ బేతెస్థ ఫౌండేషన్ / మినిస్ట్రీస్ / ఎంటర్ప్రైజెస్ తరుపున జెండా వందన కార్యక్రమం జరపటం చాలా సంతోషం గా ఉందని అన్నారు.

# ఆర్టిస్టుల ఐక్యతతో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గోవర్ధన్ ఆర్ట్స్ షాప్ ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుడుగుండ్ల గోవర్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడుగుండ్ల గోవర్ధన్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే 1947లో దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎప్పటికీ స్మరించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం కల్పించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తూ దేశ ఐక్యతను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఖదీర్, మన్సూర్, వాసు, రాజు, శ్రీను, పవన్, భవాని, మనో, లతీఫ్, ప్రసన్న, సురేష్, జయకృష్ణ, కీర్తి, శేఖర్, ప్రసాద్, నర్సింహా, తరుణ్, హనీష్, రవి, ఉప్పి, వివిధ షాపుల యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలి



భానుపురి/సూర్యాపేట కల్చరల్

బోనాల పండుగను సూర్యాపేట పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. శనివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న ఇంటి నుంచి కోట మైసమ్మ అమ్మవారికి సమర్పించే పట్టు వస్త్రాల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 13 సంవత్సరాలుగా వెలుగు వెంకన్న ఇంటి నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలను తీసుకెళ్లి సమర్పించడం సంతోషకరమైన విషయమన్నారు.అనంతరం పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కోట మైసమ్మ అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇండ్ల వీరయ్య, కమిటీ సభ్యులు ఈర్ల వాసు, ఎలగందుల లక్ష్మీనారాయణ, కోల నిరంజన్, మారిపెద్ది లక్ష్మయ్య, ఇండ్ల శ్రీనివాస్, సారగండ్ల శ్రీను, గండు మిన్నయ్య, అర్చకులు శ్రీనివాస్‌చార్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్య కవిని సన్మానించిన గ్రామ పెద్దలు



భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అలుగునూరు వేదికగా ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య అధ్యక్షతన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ గ్రామ సర్పంచ్ కాస నరేందర్ పాఠశాలను, విద్యార్థులను ఉపాధ్యాయులనుద్దేశించి, మండలం లో ఉత్తమ పాఠశాలగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించడమే గాక రాష్ట్రస్థాయిలో ఎస్సీయార్టి చే రాష్ట్ర ఉత్తమ పాఠశాలల విజయగాథలతో ప్రచురించబడిన ద ట్రయల్ బ్లేజర్స్ అనే పుస్తకంలో చోటు దక్కించుకోవడం మన గ్రామానికే గర్వ కారణమని, ఈ పాఠశాలలో పనిచేయుచున్న మరో ఉపాధ్యాయుడు, ప్రముఖ, కవి రచయిత, సాహితీ ప్రపంచంలో లింకశ్రీ గా పిలవబడే లింగాల శ్రీనివాస్ ఈ మధ్యనే మన అమ్మ జ్ఞాపకాలు అనే పద్య కావ్యాన్ని ఆవిష్కరించటం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రదానోత్సవ అనంతరం సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వెంకన్న, కార్యదర్శి రమేష్, పెద్దలు ఉపేందర్, సంధ్యారాణి, వెంకటరత్నం, సతీష్, ప్రదీప్, శ్రీలత, మల్లయ్య, శోభారాణి, వినోద తదితరులు పాల్గొన్నారు.